జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
సోమవారం 27 ఏప్రిల్ 2026
పేజీలు : 8



## ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దోపిడీకి వ్యతిరేకంగా ధర్నా

విద్య హక్కు చట్టం అమలు చేయాలని డిమాండ్

ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పిలుపుకు మంచిర్యాల నాయకులు హాజరు



## ఆదర్శ గ్రామ పంచాయతీలో
# అవినీతి అక్రమాల అలజడి






- ప్రభుత్వ నిధులతో నిర్మించిన శ్మశాన వాటిక కు తండ్రి పేరు
- గ్రామ వీడీసీ నిధులు రూ. 1.కోటి 30 లక్షలు మాయం
- ముఖ్రా (కె) గ్రామ మాజీ ప్రజా ప్రతినిధుల అరాచకం
- నూతన పాలక వర్గం సంచల న ఆరోపణలు
- సమగ్ర విచారణ చేపట్టాలనీ డిమాండ్

## వికసిత భారత్‌కు పునాది జనగణన 2027 స్వీయ నమోదు' ప్రారంభం

మే 11 నుంచి ఇంటింటికీ గణన

జిల్లా కలెక్టర్ రాజర్షి షా



## రెండోవ విడత ఆదివాసీ విజ్ఞన యాత్ర సక్సెస్



# ప్రయాణికులకు నీడ ప్రజలకు చల్లని నీరు

## : 11వ డివిజన్‌లో బస్ స్టాప్, చలివేంద్రం ప్రారంభం

**మంచిర్యాల, 26,ఏప్రిల్ (ప్రజా జ్యోతి):**ప్రయాణికులకు నీడను, ప్రజలకు చల్లని తాగునీటిని అందించాలనే లక్ష్యంతో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 11వ డివిజన్‌లో పాత బాలాజీ వైన్స్ సమీపంలో నూతన బస్ స్టాప్ మరియు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సౌకర్యాలను మంచిర్యాల జిల్లా మాజీ డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ఆదివారం రిబ్బన్ కట్ చేసి అధికారికంగా ప్రారంభించారు. స్థానిక కార్పొరేటర్ సుదమల్ల హరికృష్ణ చొరవతో ప్రజల సౌకర్యార్థం ఈ ఏర్పాట్లు చేపట్టడం జరిగింది. ముఖ్యంగా వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రయాణికులకు విశ్రాంతి కోసం నీడతో పాటు చల్లని తాగునీరు అందించేలా చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం విశేషం. ఈ సందర్భంగా కొక్కిరాల సురేఖ మాట్లాడుతూ, ప్రజల అవసరాలను గుర్తించి ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం కోసం నాయకులు ఎల్లప్పుడూ ముందుండాలని, ప్రజలకు అవసరమైన



మౌలిక సదుపాయాల కల్పనలో ప్రజాప్రతినిధులు మరింత చొరవ చూపాలని ఆమె సూచించారు.కార్పొరేటర్ సుదమల్ల హరికృష్ణ మాట్లాడుతూ, డివిజన్ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని, ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ఉత్సాహవంతులైన యువకులు, స్థానిక ప్రజలు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జెడ్పిహెచ్ఎస్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**మంచిర్యాలప్రతినిధి ఏప్రిల్26(ప్రజాజ్యోతి)–** 23 ఏళ్ల అనంతరం కలిసిన పూర్వ మిత్రులు మారినా జ్ఞాపకాలు మాత్రం చెరిగిపోవని పట్టణంలోని బస్ స్టేషన్ ప్రక్కన గల జెడ్పిహెచ్ ఎస్ బాలుర పాఠశాల 2002–03 పదో తరగతి పూర్వ విద్యార్థులు నిరూపించారు.23 సంవత్సరాల అనంతరం ఆదివారం మంచిర్యాలలో నిర్వహించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సందడి చేశారు.ఒకే తరగతి గదిలో చదువుకున్న స్నేహితులు చాలా కాలం తర్వాత ఒకే వేదికపై కలుసుకోవడంతో ఆనందం వ్యక్తం చేశారు. పాఠశాల రోజుల్లో జరిగిన మధుర సంఘటనలను గుర్తు చేసుకుంటూ ఆనాటి గురువులు, స్నేహితులను స్మరించుకున్నారు.విద్యార్థి దశలోని అనుబంధాలు జీవితాంతం నిలిచిపోతాయని పేర్కొన్నారు. ప్రస్తుతం వివిధ రంగాల్లో స్థిరపడిన



పూర్వ విద్యార్థులు తమ అనుభవాలను పంచుకుంటూ సమాజానికి సేవ చేయాలనే సంకల్పాన్ని వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సమావేశాలను తరచుగా నిర్వహించాలని నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు,వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# నర్సాపూర్‌లో ఘనంగా వాసవి మాత జయంతి వేడుకలు

**దండేపల్లి ఏప్రిల్ 26 ప్రజాజ్యోతి :**స్థానిక నర్సాపూర్ శ్రీ భ్రమరాంబిక ఆలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవి మాత జయంతి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి, భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

**ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం**

ఈ వేడుకల్లో ఒక ప్రత్యేక ఆకర్షణగా, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్ రావు చిత్రపటాలకు ఆర్యవైశ్య సంఘం నాయకులు ఘనంగా క్షీరాభిషేకం చేశారు. ప్రభుత్వం మరియు ప్రజా ప్రతినిధులు ఆర్యవైశ్యుల సంక్షేమానికి అందిస్తున్న మద్దతుకు కృతజ్ఞతగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు వారు



తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ముఖ్య నాయకులు, పట్టణ ప్రముఖులు మరియు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. మాత జయంతిని పురస్కరించుకుని మహిళలు సంప్రదాయ బద్ధంగా పూజలు నిర్వహించి, మంగళ హారతులు ఇచ్చారు.

## ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దోపిడీకి వ్యతిరేకంగా ధర్నా

**విద్య హక్కు చట్టం అమలు చేయాలని డిమాండ్**

**ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పిలుపుకు మంచిర్యాల నాయకులు హాజరు**



**మంచిర్యాల, 26,ఏప్రిల్ (ప్రజా జ్యోతి):**ప్రైవేట్ విద్యాసంస్థల అధిక ఫీజుల దోపిడీకి వ్యతిరేకంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఇచ్చిన పిలుపు మేరకు మంచిర్యాల జిల్లా జిల్లా నాయకులు, కార్యకర్తలు కూడా ఆదివారం నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలలు అధిక ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రు లపై తీవ్ర ఆర్థిక భారం మోపుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.విద్య హక్కు చట్టం (ఆర్‌టీఈ)ను కచ్చితంగా అమలు చేయాలని, పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు నాణ్యమైన విద్య అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ప్రైవేట్ విద్యాసంస్థలపై నియంత్రణ పెంచి, ఫీజుల నియంత్రణ కోసం స్పష్టమైన మార్గదర్శకాలు తీసుకురావాలని కోరారు. ఈ ధర్నా కార్యక్రమంలో పలువురు జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొని, ప్రభుత్వానికి తమ డిమాండ్లను తెలిపారు.

## విజయవంతంగా ముగిసిన ఉపాధ్యాయుల ఎక్స్పోజర్ విజిట్

**జన్నారం,ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఫిన్లాండ్ లోని విద్యా విధానాన్ని అధ్యయనం చేయడానికి వెళ్లిన ఉపాధ్యాయుల, అధికారుల ఎక్స్పోజర్ విజిట్ విజయవంతంగా పూర్తి అయింది. ఆదివారం సాయంత్రం హైదరాబాద్




విమానాశ్రయం చేరుకున్న వారందరికీ ప్రభుత్వం తరఫున అధికారులు స్వాగతం పలికారు. రాష్ట్రంలోని అధికారుల, ఉపాధ్యాయులతో పాటు మంచిర్యాల జిల్లాలోని జైపూర్ ఎంఈఓ బి.శ్రీనివాస్,జన్నారం మండలంలోని కిష్టాపూర్ హైస్కూల్ ఉపాధ్యాయుడు దాముక కమలాకర్, మండలంలోని పొనకల్ అక్కపల్లిగూడ ఎంపీఎస్ ఉపాధ్యాయుడు జాజాల శ్రీనివాస్, ఆదిలాబాద్ జిల్లాలోని ఏమాయికుంట ఎంపీఎస్ ఉపాధ్యాయుడు బి. గంగయ్య లు ఫిన్లాండ్ నుంచి 5 రోజుల విద్య పర్యటన ముగించుకొని హైదరాబాద్ తిరిగి వచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఫిన్లాండ్ లోని విద్యార్థులకు ఎలాంటి ఒత్తిడి లేని తక్కువ హోంవర్క్ ఎక్కువ ప్రాక్టికల్స్ విధానంతో విద్యాబోధన చేస్తున్నారన్నారు.ఫిన్లాండ్ లోని హెల్సింకి ప్రముఖ పాఠశాలలను, యూనివర్సిటీ ఆఫ్ హెల్సింకిని, హెల్సింకి ట్రైనింగ్ స్కూల్‌ను సందర్శించామని వారు తెలిపారు.అధ్యయనం చేసి, పరిశీలించిన అక్కడి విద్యా విధానంపై వెళ్లి వచ్చిన అధికారులందరితో కలిసి ప్రణాళిక తయారు చేసి ప్రభుత్వానికి అందజేయనున్నట్లు వారు చెప్పారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి,రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతాధికార్లకు,జిల్లా కలెక్టర్,విద్యాశాఖ అధికారి,ఇతర అధికార్లకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

# సిత్రం... ఇసిత్రం..! సుందరీకరణ ఎక్కడుంది సార్లు..?



**మంచిర్యాల, ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి):** మున్సిపాలిటీ నుంచి 60 డివిజన్లతో మున్సిపల్ కార్పొరేషన్‌గా అభివృద్ధి చెందిన మంచిర్యాల పట్టణంలో "సుందరీకరణ" అనే పదానికి న్యాయం జరుగుతోందా అనే ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. పట్టణ ప్రతిష్టను ప్రతిబింబించాల్సిన ఒక అందమైన వలయాకారం (రౌండబౌట్) ప్రస్తుతం నిర్లక్ష్యానికి ప్రతీకగా మారింది.మంచిర్యాల డిగ్రీ కళాశాల ఎదురుగా, ఓవర్ బ్రిడ్జి నుంచి గోదావరి తీరం దారిలో ఏర్పాటు చేసిన ఈ వలయాకారం ఒకప్పుడు అందరినీ ఆకట్టుకునేలా తీర్చి దిద్దబడింది. పూల మొక్కలు, అలంకార మొక్కలు, ఆకర్షణీయమైన ఐమాక్స్ లైటింగ్‌తో ఈ ప్రదేశం ప్రత్యేకంగా నిలిచింది. ఉదయం, సాయంత్రం వాకింగ్‌కు వెళ్లే ప్రజలు, గోదావరి స్నానానికి వెళ్లే భక్తులు ఈ వలయాకారాన్ని చూస్తూ ఆనందించేవారు. యువత ఫోటోలు దిగుతూ సందడి చేసేది.కానీ ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా మారిపోయింది. వలయాకారంలో పిచ్చి మొక్కలు పెరిగిపోవడం, సంరక్షణ లేకపోవడం వల్ల అది అస్తవ్యస్తంగా మారింది. పైగా, రాజకీయ పార్టీల జెండాలు, ప్రైవేట్ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసే స్థలంగా మారిపోవడం స్థానికుల్లో అసంతృప్తిని రేకెత్తిస్తోంది.ఈ రహదారి వెంబడి ప్రతిరోజూ రాకపోకలు సాగించే వారిలో ఈ డిగ్రీ కళాశాలలో చదివి, వివిధ రంగాల్లో ఉన్నత స్థానాలు సాధించిన అధికారులు, ప్రజా ప్రతినిధులు, మేధావులు కూడా ఉన్నారు. అలాంటి వారు ఈ దృశ్యాన్ని గమనించినప్పటికీ స్పందించకపోవడం పట్ల విమర్శలు వ్యక్తమవుతున్నాయి. తమను తీర్చిదిద్దిన విద్యాసంస్థ ముందు ఉన్న ఈ ప్రదేశం ఇలా నిర్లక్ష్యానికి గురవడం పట్ల బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.చూడటానికి చిన్న సమస్యలా కనిపించినా, పట్టణ సుందరీకరణకు సంబంధించిన కీలక అంశమని ప్రజలు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు వెంటనే స్పందించి, వలయాకారంలో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి, పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. పూల మొక్కలు నాటి, రంగులు వేసి, ఐమాక్స్ లైటింగ్‌ను పునరుద్ధరించి, జెండాలు, ఫ్లెక్సీలు లేకుండా శుభ్రంగా ఉంచేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.పట్టణ సుందరీకరణ మాటల్లో కాకుండా పనుల్లో కనిపించాలి... ఈ "సిత్రం" మళ్లీ "సుందరం" కావాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

# జన గణనలో భాగంగా స్వీయ గణన ప్రారంభం



జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, 26, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):**జనగణన-2027లో భాగంగా ఆదివారం స్వీయ గణన ప్రక్రియ ప్రారంభించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఆదివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జనగణన అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జన గణనను 2 విడతలుగా నిర్వహించడం జరుగుతుందని, మొదటి విడతలో మే 11వ తేదీ నుండి జూన్ 9వ తేదీ వరకు ఇండ్ల గణన, 2వ విడతలో జనగణన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. డిజిటల్ సాంకేతికతను ఉపయోగించి నాణ్యమైన, స్పష్టమైన జాబితా రూపొందించడం జరుగుతుందని, ఇందు కొరకు ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు తగు శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ నెల 26 నుంచి మే 10వ తేదీ వరకు స్వీయ గణన జరగనున్న నేపథ్యంలో ఆదివారం కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని, తాను వివరాలను పోర్టల్ లో నమోదు చేశానని, జిల్లాలో దాదాపు 1 వేయి మంది తమ వివరాలను నమోదు చేశారని తెలిపారు. స్వీయ గణన కార్యక్రమం నిర్వహణలో ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రముఖ వ్యక్తులు, గణన అధికారులు, యువత, స్వయం సహాయక సంఘాల ద్వారా ప్రజలందరికీ తెలిసేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించా లని తెలిపారు. జిల్లా స్థాయి జనగణన అధికారులు ప్రతిరోజు స్వీయ గణన వివరాలను నవీకరించాలని తెలిపారు.జిల్లా లోని అన్ని మండలాలు, గ్రామపంచా యతీలు, మున్సిపాలిటీలలో స్వీయ గణనపై ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు స్వీయ గణన కార్యక్రమ కార్యచరణ ను పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు జనాభా ప్రాతిపదికన చేపట్టడం జరుగుతుందని, ఈ క్రమంలో స్పష్టమైన జాబితా రూపొందించేందుకు జిల్లా ప్రజలు సహకరించాలని తెలిపారు.మే 10 వరకు ఆన్ లైన్ లో వెబ్ సైట్ ద్వారా స్వీయ గణన చేసుకోవచ్చని, ఒక కుటుంబానికి ఒకే మొబైల్ నెంబర్ వినియోగించాలని, ఇండ్ల గణనకు సంబంధించి 33 ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చి రివ్యూ ద్వారా పరిశీలించుకోవాలని తెలిపారు.పూర్తి వివరాలు నింపిన తరువాత సబ్మిట్ చేయడంతో హెచ్ అక్షరంతో ప్రారంభమయ్యే 11 అంకెల సంఖ్యతో ఐ.డి. వస్తుందని, ఈ సంఖ్యను నమోదు చేసి భద్రపరచుకోవాలని తెలిపారు. మే 11 నుంచి ఇండ్ల గణన అధికారులు కార్యక్రమంలో భాగంగా ఇంటికి వచ్చినప్పుడు ఈ నెంబర్ ను అందించాలని తెలిపారు. ఆ సమయంలో ఏమైనా మార్పులు ఉన్నట్లయితే ఎన్యుమరేటర్ ద్వారా సవరించుకోవచ్చని తెలిపారు.జన గణన కొరకు అధికారులు వచ్చిన సమయంలో ప్రజలు వాస్తవ సమాచారాన్ని అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పేదింట్లో వెలుగులు.. ఇందిరమ్మ ఇళ్లతో సంబరాలు

గృహప్రవేశానికి హాజరైన డీసీసీ అధ్యక్షురాలు సుగుణక్కబి



**ఆసిఫాబాద్, ఏప్రిల్ 26:ప్రజా జ్యోతి** కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తోందని డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క అన్నారు. ఆసిఫాబాద్ పట్టణంలోని బజార్ వాడిలో ఇందిరమ్మ ఇల్లు పథకం లబ్ధిదారులు గంగిశెట్టి కళావతి-రవి దంపతుల నూతన గృహప్రవేశ కార్యక్రమానికి శనివారం ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు.గ్రంథాలయ చైర్మన్ కాస్రే అనిల్ కుమార్, మార్కెట్ చైర్‌పర్సన్ ఇరుకుల మంగ, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కుతో కలిసి నూతన గృహంలో ప్రత్యేక పూజలు నిర్వహించి లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు ఉండాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్లను సమర్థంగా అమలు చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే వేలాది కుటుంబాలు లబ్ధి పొందాయని, సొంత గృహం పేదల ఆత్మగౌరవానికి ప్రతీక అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం నిజమైన అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు జాడి వినోద్, గోవింద్, స్వప్న రాణి, టౌన్ ప్రెసిడెంట్ రఫిక్, మాజీ ఎంపీటీసీ సిడాంపాల్గొన్నారు

## డబ్బా పెట్రోల్ బంక్‌లో సౌకర్యాల లేమి వినియోగదారుల ఆవేదన



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి**చింతలమానేపల్లి మండలం డబ్బా గ్రామ సమీపంలోని ఒక పెట్రోల్ బంక్‌లో వినియోగదారులకు సరైన సౌకర్యాలు లేకపోవడంతో వారు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. బంక్ సిబ్బంది పెట్రోల్ పోసేటప్పుడు 10 పాయింట్లు తక్కువగా ఇస్తున్నారని, అలాగే రసీదు ఇవ్వడం లేదని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. ఇకపోతే, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పెట్రోల్, డీజిల్‌ను క్యాన్లు, డబ్బాలలో విక్రయిస్తున్నారని, సిబ్బంది ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న ఈ కాలంలో త్రాగునీటి వంటి ప్రాథమిక సదుపాయాలు కూడా అందించడం లేదని వినియోగదారులు వాపోతున్నారు. బంక్‌లో అవసరమైన మౌలిక సదుపాయాలు, అదనపు సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లు సరిగా లేవని వారు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి సమస్యలను పరిశీలించి, వినియోగదారులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నారు. లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వినియోగదారులు హెచ్చరిస్తున్నారు.

# కోల్ బెల్ట్‌లో కవిత కొత్త పార్టీ హాట్ టాపిక్

## బలపడుతుందా..? కార్మికుల మద్దతు మళ్లీ దక్కుతుందా..?





మంచిర్యాల, 26, ఏప్రిల్ (ప్రజా జ్యోతి): మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత ఏర్పాటు చేసిన కొత్త రాజకీయ పార్టీ "తెలంగాణ రాష్ట్ర సమితి సేన (టీఆర్ఎస్)"పై కోల్ బెల్ట్ ప్రాంతంలో రాజకీయ చర్చలు ఊపందుకున్నాయి. ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో నాటి టీఆర్ఎస్, ప్రస్తుత బీఆర్ఎస్‌కు చెందిన నాయకులు, కార్యకర్తలతో పాటు కార్మిక సంఘాల్లో కూడా ఈ అంశం ప్రధాన చర్చగా మారింది. నాటి టీఆర్ఎస్‌కు అనుబంధంగా ఉన్న తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్)కు చెందిన కొందరు కీలక నాయకులు, కార్యకర్తలు కవిత నిర్వహించిన కార్యక్రమాల్లో గోప్యంగా పాల్గొని మద్దతు ప్రకటించినట్లు విశ్వసనీయ సమాచారం. భవిష్యత్తులో పార్టీ బలాన్ని బట్టి పెద్దఎత్తున చేరికలు ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న కాలంలో కోల్ బెల్ట్ ప్రాంతంలో కవితకు గణనీయమైన పట్టు ఉండేది. ఆమె పర్యటనల సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలకడం, ఆమె ఆదేశాల కోసం ఎదురు చూడడం సాధారణ విషయంగా ఉండేది. ఈ నేపథ్యంలో 2023లో బీఆర్ఎస్ ఓటమి, అదే ఏడాది డిసెంబరులో జరిగిన సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో టీబీజీకేఎస్ ఘోర పరాజయం రాజకీయ సమీకరణాలను పూర్తిగా మార్చేసింది. ఒకప్పుడు వేల సంఖ్యలో ఓట్లు సాధించిన సంఘం, వందల సంఖ్యకు పడిపోవడం గమనార్హం. తరువాతి పరిణామాల్లో బీఆర్ఎస్ నుంచి కవితను పక్కన పెట్టడం కీలక మలుపు తిప్పింది. హెచ్ఎంఎస్ యూనియన్‌ను "తెలంగాణ జాగృతి"గా మారుస్తూ కొత్త దిశలో ముందుకు సాగిన కవిత, ఇప్పుడు తన స్వంత రాజకీయ పార్టీ స్థాపనతో సంచలనం సృష్టించారు. పార్టీ ఆవిర్భావ సందర్భంగా బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను విమర్శించినప్పటికీ, ప్రధానంగా టీఆర్ఎస్‌పైనే విమర్శల బాణాలు సంధించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఇటీవల హెచ్ఎంఎస్–జాగృతి శ్రేణులు కోల్ బెల్ట్ ప్రాంతంలో చురుకుగా కదిలి, కవిత పార్టీకి మద్దతుగా వాల్ పోస్టర్లు ఆవిష్కరించి ప్రచారం ప్రారంభించారు. మెద్చల్‌లో ఈ నెల 25న నిర్వహించనున్న సభకు కార్మికులు భారీ సంఖ్యలో హాజరుకావాలని కవిత పిలుపునిచ్చారు. తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని కాపాడాలని, బతుకమ్మ పండుగను దేశవ్యాప్తంగా చాటి చెప్పిన నాయకురాలిగా కవితకు మద్దతు ఇవ్వాలని జాగృతి శ్రేణులు కోరుతున్నారు.

**ట్వీట్‌తో మరింత హీట్...................!!!**

పార్టీ ఆవిర్భావం అనంతరం కవిత చేసిన "మీ టైం పూర్తయింది... మా టైం మొదలైంది..." అనే ట్వీట్ రాజకీయ వర్గాల్లో సంచలనం సృష్టించింది. ఈ వ్యాఖ్య ఎవరిని ఉద్దేశించి చేసిందనే దానిపై చర్చలు మొదలయ్యాయి. బీఆర్ఎస్‌ను లక్ష్యంగా చేసిందా..? లేక కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీపైనా..? లేదా రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్‌పైనా ..? అనే అంశంపై వివిధ అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అయితే ఎక్కువ మంది విశ్లేషకులు ఈ ట్వీట్ ప్రధానంగా బీఆర్ఎస్‌ను టార్గెట్ చేసిందనే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**మంచిర్యాల నుంచే పోటీకి సంకేతాలా........?**

పార్టీ స్థాపనకు ముందే కవిత కోల్ బెల్ట్ ప్రాంతంలో పలుమార్లు పర్యటించారు. ముఖ్యంగా శ్రీరాంపూర్ ఏరియాలో బొగ్గు గని కార్మికులతో ఆమెకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. బతుకమ్మ వేడుకల్లో పాల్గొంటూ మహిళల ఆదరణ పొందిన కవిత, గతంలోనే మంచిర్యాల నియోజకవర్గం నుంచి పోటీ చేసే ఆలోచనను అనధికారికంగా వెల్లడించినట్లు సమాచారం. ప్రస్తుతం పార్టీ అధినేతగా ఉన్న నేపథ్యంలో కవిత నిజంగా మంచిర్యాల నుంచే బరిలోకి దిగుతారా..? లేదా ఇతర ప్రాంతాన్ని ఎంచుకుంటారా..? అన్నది ఆసక్తికరంగా మారింది. అయితే కోల్ బెల్ట్ ప్రాంతంలోని ఎమ్మెల్యే, ఎంపీ స్థానాలపై దృష్టి సారించి పార్టీని బలోపేతం చేయా లనే వ్యూహం ఆమె అనుసరిస్తున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు.

**సింగరేణి కార్మికుల మద్దతు మళ్లీ దక్కుతుందా...........?**

ఒకప్పుడు కవితకు కోల్ బెల్ట్ ప్రాంతంలోని సింగరేణి కార్మికుల నుంచి విస్తృతమైన మద్దతు లభించింది. ఆమె పర్యటనల సమయంలో కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు పెద్దఎత్తున పాల్గొనడం సాధారణంగా కనిపించేది. అయితే ఇటీవల జరిగిన సంఘ ఎన్నికల్లో టీబీజీకేఎస్ పరాజయం నేపథ్యంలో ఆ మద్దతు తగ్గినట్లు భావిస్తున్నారు. ఇప్పుడు కొత్త పార్టీ స్థాపనతో అదే కార్మిక వర్గం మళ్లీ కవితకు అండగా నిలుస్తుందా..? లేక దూరంగా ఉంటుందా..? అన్నది కీలక ప్రశ్నగా మారింది. స్పందనలో జాగ్రత్తలు :"టీఆర్ఎస్" పేరుతో కొత్త పార్టీ రావడం వల్ల ప్రస్తుత బీఆర్ఎస్ నాయకులు స్పష్టమైన స్పందన ఇవ్వడంలో ఆచితూచి అడుగులు వేస్తున్నారు. కొందరు మాత్రమే స్పందిస్తుండగా, మరికొందరు పరిస్థితిని గమనిస్తూ మౌనం పాటిస్తున్నారు.

**ముందున్న దారి ఏంటి................?**

మొత్తంగా చూస్తే, కోల్ బెల్ట్ ప్రాంతంలో కవిత కొత్త పార్టీపై చర్చలు బలంగా కొనసాగుతున్నాయి. అయితే ఈ చర్చలు ఓట్లుగా మారుతాయా..? కార్మిక సంఘాల మద్దతు రాజకీయ శక్తిగా మారుతుందా..? ముఖ్యంగా సింగరేణి కార్మికుల మద్దతు మళ్లీ దక్కుతుందా..? అన్నది భవిష్యత్తే నిర్ణయించాలి. కవిత కొత్త రాజకీయ ప్రయాణం కోల్ బెల్ట్ రాజకీయ సమీకరణాలను ఎంతవరకు ప్రభావితం చేస్తుందో చూడాల్సి ఉంది.

## జనగణన-2027: స్వీయ గణనకు ప్రాధాన్యం

**మే 10 వరకు పోర్టల్ అందుబాటులో: అదనపు కలెక్టర్ డేవిడ్**



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి** జనగణన-2027లో భాగంగా ప్రవేశపెట్టిన స్వీయ గణన ప్రక్రియను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్ కోరారు. ఆదివారం కలెక్టరేట్‌లో జనగణన అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈసారి జనగణనను రెండు దశల్లో నిర్వహిస్తారని తెలిపారు. మే 11 నుంచి జూన్ 9 వరకు ఇండ్ల జాబితా, గృహ గణన చేపడతారు. ఆ తర్వాత వ్యక్తుల జనగణన ఉంటుంది. అయితే దీనికి ముందుగా ఏప్రిల్ 26 నుంచి మే 10 వరకు స్వీయ గణన పోర్టల్ మొబైల్ యాప్‌ను అందుబాటులో ఉంచుతున్నారని వివరించారు. ప్రజలు తమ కుటుంబ వివరాలను స్వయంగా ఆన్‌లైన్‌లో నమోదు చేస్తే ఖచ్చితమైన సమాచారం సేకరించవచ్చు. డిజిటల్ విధానంతో సమయం ఆదా అవుతుంది" అని అదనపు కలెక్టర్ అన్నారు. ఆధార్, మొబైల్ నంబర్‌తో లాగిన్ అయి వివరాలు నమోదు చేయవచ్చని తెలిపారు.గ్రామస్థాయిలో స్వీయ గణనపై విస్తృత ప్రచారం చేయాలని, మీసేవ కేంద్రాలు, పంచాయతీ కార్యాలయాల ద్వారా ప్రజలకు సహకరించాలని తహసీల్దార్లు, ఎంపీడీవోలను ఆదేశించారు. ఆన్‌లైన్ సౌకర్యం లేని వారి ఇళ్లకు మే 11 నుంచి ఎన్యూమరేటర్లు వెళ్లి వివరాలు సేకరిస్తారని పేర్కొన్నారు. సంక్షేమ పథకాల అమలు, నిధుల కేటాయింపునకు జనగణన సమాచారమే కీలకమని, కాబట్టి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు.సమావేశంలో డీఆర్వో, తహసీల్దార్లు, జనగణన సిబ్బంది పాల్గొన్నారు.

## సోనాల మండలంలో ఘనంగా 135వ బాబా సాహెబ్ అంబేడ్కర్ జయంతి వేడుకలు



**సోనాల. ఏప్రిల్ 26 : (ప్రజా జ్యోతి)** సోనాల మండల మహర్ సంఘం ఆధ్వర్యంలో 135 వ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ ముఖ్య అతిథిగా హాజరై డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు అర్పించి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆడే గజేందర్ గారు మాట్లాడుతూ, డా. బాబా సాహెబ్ అంబేద్కర్ గారు భారత రాజ్యాంగ నిర్మాతగా, సమానత్వానికి ప్రతీకగా నిలిచారని తెలిపారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ గారి ఆలోచనలు నేటికీ మార్గదర్శకంగా ఉన్నాయని పేర్కొన్నారు అలాగే విద్య, సమాన హక్కులు, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, యువత అంబేద్కర్ గారి సిద్ధాంతాలను ఆచరణలో పెట్టాలని సూచించారు ఈ కార్యక్రమంలో మహర్ సంఘం నాయకులు, మహిళలు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, యువకులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతిరావు పూలే సావిత్రి బాయ్ పూలే దంపతుల ఆశయ సాధనకు కృషి చేయాలి

## మాలి సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్లే శ్రీనివాస్:

**ఏప్రిల్ 26, సిర్పూర్ (టి)నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలంలో మహాత్మ బిజ్యోతిరావు పూలే వారసులు, మాలి సంక్షేమ సంఘం నాయకుల ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన కమిటీలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. చింతల మానేపల్లి మండలానికి నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షులు నీకోడె సందీప్ గ్రామ గ్రామాన మాలి సంఘం నూతన కమిటీలు ఏర్పాటు చేస్తున్నారు. మండలంలోని బాబాసాగర్, బాలాజీ అనుకోడా, డబ్బా ధరంపల్లి, బారేగుడ తదితర గ్రామాల్లో నికోడే సందీప్ ఆధ్వర్యంలో నూతన కమిటీ కార్యవర్గ సభ్యులనునియమించారు. ప్రస్తుతం మండలంలో రణవెల్లి, జాజులగూడ గ్రామాలలో మాలి సంఘం నూతన కమిటీలు ఏర్పాటు చేశారు. జాజులగూడ గ్రామంలో మాలి సంఘం గ్రామ అధ్యక్షుడుగా వడయ్ సుధాకర్, రనవెల్లి గ్రామ అధ్యక్షుడుగా సెండే పోషన్నలను మాలి కులస్తులు ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. వీరితో పాటు ప్రధాన కార్యదర్శు లను ఉపాధ్యక్షులు కోశాధికారులను నియమించారు. చింతలమానేపల్లి మండలంలో మాలి సంఘం గ్రామ కమిటీలు ఏర్పాటు చేసిన సమావేశానికి ఆ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్లే శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని మాలి సంఘం మరియు మాలి యువజన సంఘాలు నియమించేందుకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా గుర్లే శ్రీనివాస్ మాట్లాడు తూ. మహాత్మ జ్యోతి రావు పులే ఒక భారతీయ సామాజిక కార్యకర్త మేధావి కులవ్యతిరేక సామాజిక సంస్కర్త, మహారాష్ట్రకు చెందిన రచయిత. అతను కులం పేరుతో తరతరాలు గా, అన్నిరకాలుగా అణచి వేతకుగురైన బడుగు, బలహీనవర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి వారి హక్కుల కోసం పోరాడి



సాధికారత కల్పనకు కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని తెలిపారు. భారతదేశంలో కుల వివక్షకు వ్యతిరేకంగా కోట్లాది ప్రజానీకంకోసం పేద అణగారిన అంటరాని ప్రజల హక్కుల కోసం పోరాడిన అటువంటి మహా నీయుడు మహాత్మ జ్యోతి రావు పులే అని అన్నారు. పూలే దంపతులు సమాజానికి చేసిన సేవలను గుర్తు చేస్తూ పూలే ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని అన్నారు. 2017లో మాజీ సీఎం కేసిఆర్ తెలంగాణలో ఉన్న మలీలకు ఎస్.టి హోదా కల్పిస్తానని అసెల్బీ సాక్షిగా తీర్మానం చేశారని వెంటనే తెలంగాణ మాలీ లను ఎస్టి జాబితాలో చేర్చాలని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. అనంతరం ప్రతి మండలంలో గ్రామ గ్రామాన కమిటీలు ఏర్పాటు చేయాలని మాలి కులస్తులను మాలి సంఘం నాయకులను సూచించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులను ప్రధాన కార్యదర్శిలను శాలువాలతో ఘనంగా సన్మానించి సత్కరించారు ఈ కార్యక్రమంలో మాలి సంఘం నాయకులు సెండే శంకర్ ఠాక్రే బాపురావ్ హనుమంత్ బోర్ల శంకర్ పోషన్న మరియు వివిధ గ్రామాల అధ్యక్షులు మాలి సంఘం నాయకులు మాలి కుల పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఘనంగా శ్రీ వాసవి మాత జయంతి ఉత్సవాలు



జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, 26, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** శ్రీ వాసవి మాత జయంతి ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో మంచిర్యాల జిల్లాలో ఆదివారం ఘనంగా వేడుకలు నిర్వహించారని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని విశ్వనాథ ఆలయంలో ఏర్పాటు చేసిన శ్రీ వాసవి మాత జయంతి ఉత్సవాలకు సతీ సమేతంగా హాజరై ప్రత్యేక పూజలను నిర్వ హించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఆర్యవైశ్యుల కులదైవం అయిన శ్రీ వాసవి మాత జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం జరుగు తుందని తెలిపారు. ఉదయం కుంకుమ పూజ, సాయంత్రం ఊరేగింపు, పవళింపు సేవ కార్యక్రమా లు నిర్వహిస్తు న్నామని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై ఉత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆలయానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ దంపతులకు దేవాదాయ శాఖ అధికారి, ఆలయ అర్చకులు, ఆర్యవైశ్య ప్రముఖులు ఘన స్వాగతం పలికారు. జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో కూడా నిర్వహించిన శ్రీ వాసవి జయంతి వేడుకలకు కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా యువజన క్రీడా సేవల అధికారి హనుమంత రెడ్డి, ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ సునీల్ తదితరులు హాజరయ్యారు. అలాగే ఆర్యవైశ్య ప్రముఖులు సిరిపురం రాజేశం, కటకం హరీష్, చిలువేరు శ్రీనివాస్, ముక్త శ్రీనివాస్, మాదంశెట్టి సత్యనారాయణ, కొత్త రాజేశం, కేశెట్టి వంశీకృష్ణ, వాసవి క్లబ్ మంచిర్యాల ప్రతినిధులు పాల్గొని శ్రీ వాసవి మాత చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఆర్యవైశ్య ప్రముఖులు, వాసవి క్లబ్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## శాంతినగర్ లో ఘనంగా పోచ్చమ్మ ఆలయం వార్షికోత్సవం



**అదిలాబాద్ టౌన్, ఏప్రిల్ 26 ( ప్రజా జ్యోతి )** అదిలాబాద్ పట్టణం శాంతినగర్ కాలనీ డిగ్రీ కళాశాల సమీపంలో పోచ్చమ్మ ఆలయం రెండవ వార్షికోత్సవం ఆదివారం కాల నీ వాసులు ఘనంగా నిర్వహిం చారు. గుడిలో ఉదయం 3: 30 గంటల నుండి పంతులు అమ్మవారికి ధూప దీప నైవేద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాలనీవాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి అమ్మవారిని దర్శించుకుని పూజించారు. తీర్థ ప్రసాదాలు స్వీకరిం చారు. కాలనీవాసులు అంతా కలిసి మధ్యాహ్నం 12 గంటల నుండి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు.

## బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని దర్శించుకున్న నూతన కలెక్టర్ దంపతులు

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఏప్రిల్ 26 ,( ప్రజాజ్యోతి )** నిర్మల్ జిల్లా నూతన కలెక్టర్ భవేశ్ మిశ్రా, ఆయన సతీమణి ఇలా త్రిపాఠి ఆదివారం బాసరలోని శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన కలెక్టర్ దంపతులకు ఆలయ అధికారులు, అర్చకులు సాదర స్వాగతం పలికారు. అనంతరం వారు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కలెక్టర్ దంపతులకు తీర్థప్రసాదాలు అందజేసి, ఆశీర్వచనాలు అందించారు.

## ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ని రెవెన్యూ, గృహ నిర్మాణ స మస్య లపై ఉన్నత స్థాయి స మావేశం

నేడు (సోమవారం) ప్రజావాణి రద్దు

కలెక్టర్ రాజర్షి షా




**ఆదిలాబాద్ బ్యూరో, ఏప్రిల్ 26,( ప్రజా జ్యోతి)** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని రెవెన్యూ, గృహ నిర్మాణ స మస్యలపై ఈ నెల 27న హైదరాబాద్‌లో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. ఈ సమావేశంలో రెవె న్యూ, ఎక్సైజ్, కార్మిక శాఖల మంత్రులు, ఉన్నతాధి కారు లు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన నున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులు కూడా హాజరుకా నున్నారు. జిల్లాల వారీగా పెం డింగ్‌లో ఉన్న సమస్యలు, గృ హ నిర్మాణ కార్యక్రమాల అమ లు, రెవెన్యూ సంబంధిత అం శాలపై సమగ్రంగా చర్చించ ను న్నారు. ఈ నేపథ్యంలో సోమ వారం కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమ నించి సహకరించాలని కోరారు.

# మహిళ మృతి ఘటనపై రాజకీయాలు చేయడం హేయం

కాంగ్రెస్ నేతలు

**మంచిర్యాల, 26, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వేంపల్లి డివిజన్‌లో నివాసం ఉంటున్న పానగంటి మల్లు అనే మహిళ అనారోగ్యంతో మరణించిన ఘటనను విపక్షాలు రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవడానికి యత్నించడం దిగజారుతున్న రాజకీయాలకు పరాకాష్టగా కాంగ్రెస్ నేతలు విమర్శించారు. నిరుపేద అయిన మల్లుకు ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. నిర్మాణంలో ఉన్న ఆమె ఇంటికి ఫోటో క్యాప్చర్ చేసే సమయంలో సాంకేతిక కారణాల వల్ల కొన్ని ఇబ్బందులు తలెత్తినప్పటికీ, విషయం అధికారుల దృష్టికి వచ్చిన వెంటనే సమస్యను పరిష్కరించినట్లు తెలిపారు. ఈ నెల 4వ తేదీన ఆమె ఇంటి బేస్మెంట్‌ను వార్డు అధికారి ఫోటో క్యాప్చర్ చేయగా, బేస్మెంట్ నిర్మాణ ఖర్చుకు సంబంధించిన చెల్లింపులు విడుదల దశలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈలోగా మల్లు అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చేరి మరణించడం దురదృష్టకరమని తెలిపారు. ఈ విషయాన్ని ఆమె కుమారుడు పానగంటి బాపు, కోడలు లక్ష్మి కూడా ధృవీకరించారని చెప్పారు. తన తల్లికి బీపీ సమస్య ఉండడంతో వడదెబ్బ కారణంగా ఆరోగ్యం క్షీణించి ఆసుపత్రిలో



చికిత్స పొందుతూ మరణించిందని బాపు వెల్లడించినట్లు తెలిపారు. ఇలాంటి విషాద ఘటనను రాజకీయ లాభాల కోసం వాడుకోవడం, మనుషుల చావులపై రాజకీయం చేయడం అత్యంత హేయమని కాంగ్రెస్ నేతలు ఖండించారు. మల్లు కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్ల ఫోటో క్యాప్చర్ ప్రక్రియలో ఎలాంటి సమస్యలు ఉన్నాయా అని తెలుసుకునేందుకు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, అధికారులు ఇటీవల వేంపల్లిలో లబ్ధిదారులతో సమావేశం నిర్వహించినట్లు తెలిపారు.

# ప్రభుత్వ విద్యా సంస్థలలో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి





జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో, ఏప్రిల్ 26, (ప్రజా జ్యోతి)** విద్యతోనే సామాజిక వికాసం సాధ్యమవుతుందని, మైనార్టీ విద్యార్థినులు చదువులోరాణిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించడం గర్వకారణమని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మ కంగా చేపట్టిన 'ప్రజాపాలన – ప్రత్యేక ప్రణాళిక' సంక్షేమ వా రోత్సవాల' లో భాగంగా ఆదివారం పట్టణంలోని బంగారి గూడ మైనార్టీ గురుకుల బాలి కల కళాశాల–2లో ' నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, జ్యో తి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ గురుకులాల్లో ప్రభుత్వం కల్పిస్తున్న అత్యా ధునిక వసతులను, నాణ్యమై న విద్యా బోధనను విద్యార్థినులు పూర్తిస్థాయిలో వినియో గించుకుని తమ లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. చదువు పట్ల అంకితభావంతో ఉంటేనే మంచి భవిష్యత్తు ఉంటుందని విద్యార్థినులకు దిశానిర్దేశం చేశారు. తమ పిల్లలను చదివిస్తూ, వారిని ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. మైనార్టీ విద్యా ర్థినులు అన్ని రంగాల్లో రాణించేలా ప్రభుత్వం అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం ఇటీవల విడుదలైన ఇంటర్మీడి యట్ ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను ఈ సందర్భంగా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించి, అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థినులకు, వారి తల్లిదండ్రుల కు శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రోహిత్, జిల్లా మైనార్టీ సంక్షేమ అధి కారి కలీం అహ్మద్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి మనోహర్, మావల ఇంచార్జ్ ఎంపీడీవో కృష్ణవేణి, మైనార్టీ బాలికల కళాశాల–1 ప్రిన్సిపల్ ఫర్హీన్ సుల్తానా, మైనార్టీ బాలికల కళాశాల–2 ప్రిన్సిపల్ రజిని, అధ్యాపకులు, విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు, ఇతర అధికారులు, సిబ్బంది, తది తరులు పాల్గొన్నారు.

## నవదంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**నేరడిగొండ, ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి):** నేరడిగొండ మండల కేంద్రానికి చెందిన గోతి సూరజ్ కుమార్తె వివాహ వేడుక ఆదివారం స్థానిక సూర్య గార్డెన్‌లో అత్యంత వైభవంగా జరిగింది. ఈ శుభకార్యానికి బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ అనిల్ జాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కళ్యాణ వేదిక వద్ద నూతన వధూవరులను ఆయన పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. దంపతులు నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి కాసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మండల స్థాయి ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు మరియు భారీ సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

## లఖంపూర్ గ్రామంలో ఘనంగా 'బడి బాట' కార్యక్రమం



**నేరడిగొండ ఏప్రిల్ 26 ప్రజాజ్యోతి::** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' 99 రోజుల సంక్షేమ వారోత్సవాలలో భాగంగా, నేరడిగొండ మండల పరిధిలోని లఖంపూర్ గ్రామంలో ఆదివారం 'బడి బాట' కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ సేడమకి సుజాత గంగాధర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఆశ్రమ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. అక్షరాస్యతపై అవగాహన: ప్రతి చిన్నారిని బడికి పంపాలని, విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని సర్పంచ్ గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నేరడిగొండ మండల ఉపాధ్యాయ బృందం పాల్గొని, ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న వసతులు మరియు విద్యా ప్రమాణాల గురించి వివరించారు. ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ప్లకార్డులతో నినాదాలు చేస్తూ విద్యావశ్యకతను చాటిచెప్పారు.

## క్షయ వ్యాధి (టి.బి) నిర్ధారణ మరియు అవగాహన శిబిరం



**సోనాల. ఏప్రిల్ 26: (ప్రజాజ్యోతి)** స్థానిక ప్రజల ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా సోనాల మండలంలోని ఘనపూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో ఉచిత టి.బి (క్షయ) వ్యాధి నిర్ధారణ మరియు అవగాహన శిబిరాన్ని నిర్వహించారు. సోనాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొని వైద్య సేవలను పొందుపరుచుకున్నారు. ఈ కార్యక్రమంలో సోనాల వైద్యాధికారి నవీన్ రెడ్డి మరియు వైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రెండోవ విడత ఆదివాసీ విజ్ఞాన యాత్ర సక్సెస్

## చార్మినార్ ప్రాంగణంలో ఆదివాసీల డోలు వాయిద్యాలు హైదరాబాద్ అందాలు చూసి ఖుషి అయిన ఆదివాసీలు

### ఖానాపూర్ ఎమ్మెల్యేబొజ్జు పటేల్ చలవ తో అడవి నుంచి పట్టణాల్లోకి ఆదివాసులు

### 11 బస్సుల్లో 450 మంది ఆదివాసీల పర్యటన





**ఖానాపూర్ ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి)** ఉమ్మడి ఆదిలాబాద్ అడవుల జిల్లా ఖానాపూర్ గిరిజన నియోజకవర్గంలోని అడవి బిడ్డలు ఆదివాసీలకు పట్టణాలను పంపి విజ్ఞానాన్ని నింపుతున్న ఖానాపూర్ ఎమ్మెల్యే నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆదివాసి బిడ్డ వెడబాజు పటేల్ చొరవ ప్రశంసనీయం రెండో విడత ఆదివాసి పట్టణ యాత్ర సక్సెస్ గా ముగిసింది అడవి బిడ్డల రాకతో చారిత్రక కట్టడం తారామతి బారాదరి ప్రాంగణం పులకించిపోయింది. గూడెం వాసుల రాకతో ఆ ప్రాంతమంతా వేడుకను తలపించింది. అదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలం కుమ్మరికుంట ,దొంగచింత నుండి రెండోవ విడత ఆదివాసీ విజ్ఞాన యాత్రలో సుమారు 450 మంది ఆదివాసీలకు ప్రభుత్వం తరపున రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాల మేరకు 8 టూరిజం బస్సుల్లో బయలుదేరగా మొదటి విడత కంటే గిరిజనుల సంఖ్య పెరగడంతో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ చొరవతో మరో 3 ప్రైవేట్ బస్సులు మొత్తం 11 బస్సుల్లో బయలుదేరారు. ఈ పర్యటనలో భాగంగా కుమ్మరికుంట, దొంగచింత బృందం రెండు రోజుల పాటు హైదరాబాద్‌లోని ప్రముఖ పర్యాటక ప్రాంతాలను సందర్శించారు. శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంతో పాటు చారిత్రక కట్టడాలైన చార్మినార్, గోల్కొండ కోట, తారామతి బారాదరితో పాటు వినోద కేంద్రాలైన లుంబినీ పార్క్, హుస్సేన్ సాగర్, శిల్పారామంను సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మరియు ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గారు ఎప్పటికీ అప్పుడు అధికారులతో చరవాణిలో పర్యటన వివరాలను తెలుసుకున్నారు. పర్యటన వెనుక ఉన్న ఆసక్తికర నేపథ్యాన్ని వివరించారు. గతంలో కుమ్మరికుంటలో నిర్వహించిన ఒక కార్యక్రమంలో పాల్గొన్నప్పుడు.. అక్కడ ఉన్న 1800 మందిలో కేవలం నలుగురు మాత్రమే హైదరాబాద్‌ను చూశామని చెప్పారని తెలిపారు. ఆ క్షణమే వారందరికీ భాగ్యనగర వైభవాన్ని చూపిస్తామని మాటిచ్చామన్నారు. ఆ హామీని నెరవేరుస్తూ 'ఆదివాసీ టూరిజం ఎక్స్‌పోజర్' కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని వివరించారు. ఆధునిక జీవనశైలికి దూరంగా ఉన్న ఆదివాసీలకు బాహ్య ప్రపంచాన్ని పరిచయం చేయడం ద్వారా వారిలో సామాజిక స్పృహ పెంపొందించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. చదువుతోనే ఉన్నతమైన జీవితం లభిస్తుందనే స్పృహను ప్రేరణను వారిలో కల్పించాలనుకుంటున్నామని వివరించారు. సాంస్కృతిక మార్పిడిలో భాగంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని దశల వారీగా రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తామని వెల్లడించారు. ప్రధాన పర్యాటక కేంద్రాల్లో కళా ప్రదర్శనలు నిర్వహించడం ద్వారా స్థానిక కళాకారులకు ఉపాధి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. పర్యాటక రంగ అభివృద్ధి వల్ల రాష్ట్రానికి ఆదాయం, స్థానికులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్యాటక అభివృద్ధి సంస్థ ఎండీ గౌతమి, పర్యాటక శాఖ డైరెక్టర్ లక్ష్మణ్ రంజిత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు ఈ పర్యటనతో వందనాలు మంది ఆదివాసీలు అడవి నుంచి ఆధునిక యుగం పట్టణాల్లో ప్రవేశించి పులకితులై నా వారి ఆనందాలకు అవధులు లేవు ఆదివాసి జీవన విధానంలో పట్టణ పరిసరాలు క్రోడీకరణతో మరింత జ్ఞానాన్ని అడవి బిడ్డలు పొందారు

# స్వీయ గణన సర్వే ను పారదర్శకంగా నిర్వహించాలి

: ఎమ్మెల్యే బొజ్జు పటేల్

సర్వేలో మొదటి గా వివరాలు నమోదు చేసుకున్న ఎమ్మెల్యే



**ఉట్నూర్, ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి )** ఉట్నూర్ మండలంలో ని ఘన్పూర్ పంచాయతీలో గల ఎమ్మెల్యే సొంత గ్రామమైన కల్లూరిగూడలో స్వీయ జన గణన ను అధికారుల సమక్షంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆదివారం ప్రారంభించారు. సెల్ఫ్ ఎన్యూమరేషన్ సర్వేలో మొదటి పేరును ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అధికారుల సమక్షంలో స్వయంగా నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వీయ గణన సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని,ఈ సర్వే నమోదులో తమ మొబైల్ లోని డాటా ద్వారా వివరాలు నమోదు చేసుకొ వచ్చని ఆయన అన్నారు. ఆండ్రాయిడ్ మొబైల్ ఉన్న ప్రతి ఒక్కరు జనగణన యాప్ ఈ సెన్సెస్ వెబ్ లోసర్వే వివరాలు నమోదు చేసుకొని ఐడి నెంబర్లను సంబంధిత సర్వేనిమినేటర్లకు ఇస్తే మీ పూర్తి నమోదు చేసిన వివరాలు వారికి తెలుస్తాయని అన్నారు. సర్వే ఎనిమినేటర్లు సూపర్వైజర్లు ప్రజలకు నమోదు వివరాలపై అవగాహన కల్పించి వారి పేర్లు సక్రమంగా నమోదు చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఈ 15 రోజులు జరిగే సెల్ఫ్ఎన్యూమ నేషన్ సర్వేలో లోటుపాట్లు జరగకుండా అధికారులు చూడాలని ఎమ్మెల్యే కోరారు. జనగనణ ను ప్రారంభించి మొదటి పేరు నమోదు చేసుకున్న ఎమ్మెల్యే బొజ్జు పటేల్ కు అధికారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఈ సందర్భంగా తాహసిల్దార్ కొ ట్నాక్ రఘునాథరావు మాట్లాడుతూ మండలంలో 39 రెవెన్యూ గ్రామా ల్లో ఈ సర్వే కొనసాగుతుందని ఆయన తెలిపారు. ఈ సర్వే నిర్వాహనకు ఎన్యూమ రేటర్లు 112 మంది సూపర్వైజర్లు 11మంది మొత్తం కలిపి 144 మంది సర్వే చేస్తారని ఆయన తెలిపారు. ఈ సర్వేలో ప్రజలు సహకరించి తమ పూర్తి వివరాలు నమోదు చేయించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ మండల తహసిల్దార్ కోట్నాక్ రఘునాథ్ రావు, డిప్యూటీ తాసిల్దార్ అమృతలాల్, ఎనిమినేటర్ రాజ్ కుమార్, గన్ పూర్ సర్పంచ్ ఆనంద్ రావు, కల్లూరు గూడ గ్రామ పటేల్ సోనేరావు, హీరాపూర్ పంచాయతీ ఉప సర్పంచ్ కుమ్ర జంగు,ఆదివాసి నాయకులు మండాడి చంద్రబాన్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉట్నూర్ ఐటీడీఏ నూతన పిఓగా మంద మక రందు బాధ్యతల స్వీకరణ



**ఉట్నూర్, ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి )** ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ ఐటీడీఏ నూతన ప్రాజెక్ట్ అధికారిగా మంద మకరందు ను ప్రభుత్వం నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో ఆయన ఆదివారం ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయంలో పదవి బాధ్యతలు స్వీకరించారు. ఆయన హైదరాబాద్ జిహెచ్ఎంసి లోకల్ కమిషనర్‌గా పనిచేసి బదిలీపై వచ్చారు. ఐటీడీఏ నూతన పీవోగా పూర్తి బాధ్యతలను స్వీకరించారు. ఇక్కడ ఇన్చార్జి పి ఓ గా పనిచేసిన ఉట్నూర్ సబ్ కలెక్టర్ ను ప్రభుత్వం కొమరం భీం అసిఫాబాద్ జిల్లా స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్‌గా నియమిస్తూ బదిలీ చేశారు. నూతన పిఓ కు ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయ అధికారులు స్వాగతం పలికి కృతజ్ఞతలు తెలిపారు.

## వైభవంగా శ్రీ వాసవి కన్యకా ప రమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు

పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో, ఏప్రిల్ 26, (ప్రజా జ్యోతి)** వాసవి మాత చూపిన మాన వ సేవ, అహింసా మార్గం నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయక మని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. ఆదివారం స్థానిక అశోక్ రోడ్‌లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో అమ్మవారి జయంతి వేడుకలు అధికారికంగా అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ము ఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో కలెక్టర్ మాట్లాడుతూ, అదిలాబాద్ జిల్లాకు, ఈ పు రాతన ఆలయానికి మధ్య ఉన్న విడదీయలేని అనుబం ధాన్ని గుర్తుచేస్తూ, ప్రతి ఏటా దసరా నవరాత్రి ఉత్సవాలు ఈ ఆలయం నుండే వైభవంగా ప్రారంభ మవుతాయన్నారు. వాసవి అమ్మవారి కృపాకటా క్షాలతో జిల్లా ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, జిల్లాలో శాంతిభద్రతలు వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. వాసవి మాత అందించిన సందేశా న్ని స్మరిస్తూ, ఆమె చూపిన మానవ సేవ, అహింసా మార్గం నేటి తరానికి ఎంతో స్ఫూ ర్తిదాయకమని కొనియాడారు. సమాజంలో మహిళలపై జరుగుతున్న అన్యాయాలకు అమ్మవారు ఆనాడే పరిష్కారాన్ని చూపారని, ప్రస్తుత ప్రభు త్వం కూడా అదే దిశలో మహిళా సంక్షేమానికి పెద్దపీట వే స్తోందని తెలిపారు. ఇందిర మ్మ ఇళ్లు వంటి పథకాల ద్వా రా పేదల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఆర్య వైశ్య సంఘం తన దృష్టికి తెచ్చిన సమస్యలను దశలవా రీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం వేడుక లో భాగంగా ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు ఎర్ర వార్ పవన్ కు కలెక్టర్ చేతుల మీదుగా ఆటో ను అందజేశారు. ఈ వేడుకలో డిఎస్ఓ శ్రీనివాస్, పర్యాటక శాఖ అధికారి రవి కుమార్, ఎస్సీ కార్పొరే షన్ ఈడి మనోహర్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొత్తవార్ రాజేశ్వర్, భక్తులు పాల్గొన్నారు.

## వెన్నెల డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంపు ప్రారంభం




**లక్ష్మణ చంద, ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి)**మండల కేంద్రంలోని వాణి పబ్లిక్ స్కూల్లో వెన్నెల డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్ష ఉపాధ్యక్షులు సోమ భీమ్ రెడ్డి ఈటెల శ్రీనివాస్ వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు వారు మాట్లాడుతు పిల్లలకు చదువుతోపాటు డ్యాన్స్ ఆటలు మరియు పాటల ద్వారా మానసిక ఉల్లాసం పెంపొందించ బడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ కొండ్ర రామిరెడ్డి, దేవరకోట మాజీ చైర్మన్ శ్రీనివాస్, స్థానిక సర్పంచ్ ఓస కవిత రాజు, మండల మాజీ వైస్ ఎంపీపీ కొండ్ర నరేష్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి ఓస రాజేశ్వర్, అబ్బడి ప్రతాపరెడ్డి, బిల్డింగ్ రజనీకాంత్, డాన్స్ మాస్టర్ ధనరాజ్, జానపద కళాకారుల బృంద సభ్యులు బిరుకుల సురేష్, సాయి కృప కావ్య స్వామి, వాణి పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ మద్దుల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఆధునిక పద్ధతుల పై అవగాహన పెంచుకోవాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్ బ్యూరో, ఏప్రిల్ 26, (ప్రజా జ్యోతి)** రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన పెంపొందించుకుని, లాభసాటి సాగుదిశగా ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షాపి లుపునిచ్చారు. ఆదివారంతన క్యాంపు కార్యాలయంలో సం బంధిత అధికారులతో కలిసి "రైతు ముంగిట్లోకి శాస్త్రవేత్త లు" అవగాహన కార్యక్రమ పో స్టర్‌ను ఆవిష్కరించారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలం గాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలో ఏ ప్రిల్ 27 నుండి మే 23, 2026 వరకు ఈ ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించను న్నట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో భాగంగా వ్యవసాయ శాస్త్రవేత్తలు గ్రామీణ స్థాయికి వెళ్లి రైతులకు పంటల నిర్వా హణ, నూతన సాగు పద్ధతులు, విత్తనాల ఎంపిక, ఎరువుల వినియోగం, పురుగు మందుల సమర్థ వినియోగం వంటి అంశాలపై అవగాహన కల్పించనున్నారని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా అమలు చేస్తున్న "99 రోజుల ప్రణాళిక"లో భాగంగా ఈ కార్య క్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. రైతులు శాస్త్రవేత్తల సూచనలు పాటించి వ్యవసాయాన్ని మరింత లాభదాయకంగా మార్చుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కుల జనగణలో గంగపుత్ర లకు అన్యాయం

### గుండ్ల, బెస్త, గంగపుత్రల పేర్లు ఉండాలి
### సంఘం నాయకులు డిమాండ్



**భానాపూర్, ఏప్రిల్ 26 ( ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా చేపట్టిన కుల గణనన సర్వే లెక్కల జాబితాలో గుండ్ల, బెస్త, గంగపుత్ర పేర్లన్లు జాబితాలో ప్రస్తావించక పోవడం ఏమిటని, ఇది చాలా బాధాకరం అయిన విషయం అని, తాము ఈ విషయన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని ఆ సంఘం నాయకులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్నిప్రాంతాలలో అధికంగా ఉన్నా లక్షల జనాభా బెస్త, గుండ్ల, గంగపుత్రులు బీసీ ఏ గ్రూపులో లో ఉన్నారని, అతి పురాతనమైన సంప్రదాయ గంగపుత్రుల కులాలను పక్కనపెట్టి, ఇతర కులాల వారిని ప్రస్తావించడం సరియైనది కాదని, గంగపుత్ర జాతి ఆత్మగౌరవం దెబ్బతింటుందని, తమకు తీరని అన్యాయం జరుగు తుంది ఆవేదన వ్యక్తం చేసారు. ఇప్పటికే అతి తక్కువ రిజర్వేషన్ వలన ప్రభుత్వం పథకాలు అందక నష్టపోతున్నామని, సతమత మవుతున్న తరుణంలో కులం పేరు ప్రకటించక పోవడం చాలా బాధాకరంగా ఉందని, ఈ అన్యాయాన్ని సహించేది లేదని ఆగ్ర హం చెందారు. ప్రభుత్వం వెంటనే గుండ్ల బెస్త గంగపుత్ర పేర్లను లెక్కల జాబితాలో చేర్చి పునరుద్ధరించాలని, సీఎం రేవంత్ రెడ్డి న్యాయం చేయాలని కోరారు. ఈ విషయం గురించి ప్రభు త్వానికి విన్నవిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో గల్ఫ్ గంగ పుత్ర ఐక్యతా సంక్షేమ సంఘం సహాయనిధి ఫౌండేషన్ అధ్యక్షు లు తోకల శంకర్, ఉపాధ్యక్షులు బింగీ రాజు, ప్రధాన కార్యదర్శి పల్లికొంక గంగానర్సయ్య, మేడి రమేష్, నర్సయ్య, బోరే హింద య్య, బోరే కిసాన్, వెన్నెల రాజేష్ మహేష్ తదితరులు పాల్గొన్నారు

# భట్రాజు నూతన జిల్లా కార్యవర్గం ఎన్నిక



**నిర్మల్, ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి)** రాష్ట్ర భట్రాజు సంఘం ఆదేశాల మేరకు ఎన్నికల అధికారులు అడ్లూరి సత్యనారాయణ రాజు, అంబటి రవీందర్ రాజు, ఆధ్వర్యంలో ఆదివారం రోజున రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగుల సంఘ భవనంలో సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేసి భట్రాజు నూతన జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులు దేవరాజు లింగం రాజు, ఉపాధ్యక్షులు చెన్న మాధవుని వినోద్ రాజు, గణపతి విక్రమ రాజు, సరస్వతి రాకేష్ రాజు, ప్రధాన కార్యదర్శి, నన్నపు రాజు మనోజ్ రాజు, కోశాధికారి హరిదాసు లింబాద్రి రాజు, సంయుక్త దర్శులు కర్ణ రాజు ప్రీతం, నన్నపు రాజు యుగంధర్ రాజు, బండివర్ శివసాయి వర్ధన్ ప్రచార కార్యదర్శి, దేవదాసు ప్రదీప్ రాజు, కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వరరాజు, ఉదయ్ కిరణ్ రాజు, నిశాంత్ రాజు, విజయ రాజు, సాయి కృష్ణ రాజు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఈ సర్వసభ్య సమావేశానికి బట్రాజు కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పోలీసులపై తిరగబడిన ఇద్దరి పై కేసు అరెస్ట్ చేసి జైలుకు తరలింపు

**గొడవను అడ్డుకోవడానికి వెళ్లి న పోలీసులపై దాడికి పాల్ప డ్డ నిందితులు**

**బజార్ హత్నూర్ ఎస్సై జి రమేష్**

**బజార్ హత్నూర్, ఏప్రిల్ 26, (ప్రజా జ్యోతి)**బజార్ హత్నూర్ పోలీస్ స్టేష న్ పరిధిలోని ముత్యం పేట కా లనీలో గొడవను ఆపడానికి వెళ్లిన పోలీసులపై తిరగబడి న ఇద్దరు వ్యక్తులపై కేసు న మోదు చేసి జైలుకు తరలించి నట్లు ఎస్సై జి. రమేష్ తెలిపా రు. ఎస్సై తెలిపిన వివరాల ప్ర కారం -- గత 24-04-2026 సాయంత్రం సుమారు 05:00 గంటల సమయంలో ముత్యం పేట కాలనీలో వడ్డెర కమ్యూ నిటీకి చెందిన ఇరువర్గాలు గొ డవ పడుతున్నాయని డయ ల్ 100 ద్వారా సమాచారం అందింది. వెంటనే ఘటన స్థ లానికి చేరుకున్న పోలీసులు గొడవను ఆపేందుకు ప్రయ త్నించారు. ఈ క్రమంలో ఇరు వర్గాలకు చెందిన ఇత్తారి రాజేష్ (30), ం/శీ రాజన్న ధారంగుల దుర్గేష్ (25), ం/శీ రాములు అనే వ్యక్తులు పోలీసులపై దురుసుగా ప్రవర్తిస్తూ తోసివేయడం, దాడి చేయడం మాత్రమే కాకుండా అక్కడి నుండి వెళ్లకపోతే చంపేస్తామని బెదిరించారు. దీంతో సంబంధిత బజార్హత్నూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి ఇద్దరిని అరెస్ట్ చేసి జైలుకు తరలించారు. అలాగే మద్యం మత్తులో గొడవ పడుతూ ప్రజాశాంతికి భంగం కలిగించిన ఇరువర్గాలకు చెందిన మరికొంతమంది ఆరుగురు వ్యక్తులపై కూడా కేసులు నమోదు చేసినట్లు ఎస్సై జి. రమేష్ తెలిపారు. ప్రజలు శాంతి భద్రతలకు భంగం కలిగించే చర్యలకు పాల్పడకూడదని, పోలీసుల విధుల్లో ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఆదర్శ గ్రామ పంచాయతీ లో అవినీతి అక్రమాల అలజడి

ప్రభుత్వ నిధులతో నిర్మించిన శ్మశాన వాటిక కు తండ్రి పేరు
గ్రామ వీడీసీ నిధులు రూ. 1.కోటి 30 లక్షలు మాయం
ముక్రా (కె) గ్రామ మాజీ ప్రజా ప్రతినిధుల అరాచకం
నూతన పాలక వర్గం సంచలన ఆరోపణలు
సమగ్ర విచారణ చేపట్టాలనీ డిమాండ్



**ఆదిలాబాద్ బ్యూరో, ఏప్రిల్ 26, (ప్రజా జ్యోతి)**అది రాష్ట్ర, జాతీయస్థాయిలో మంచి గుర్తింపు తెచ్చుకున్న ఆదర్శ గ్రామపంచాయతీ. ఎన్నో అవార్డులు సైతం సొంతం చేసుకున్న పంచాయతీఅది. ముఖ్యమంత్రి నుండి ప్ర ధానమంత్రి వరకు ప్రశంసలు అందుకున్న గ్రామం అది. ఇప్పుడు ఆ గ్రామంలో అవినీతి అక్రమాల అలజడి మొదలైంది. ఆదర్శం ముసుగులో అనే క లొసుగులు, అక్రమాలు వె లుగులోకి వస్తున్నాయి. అది లాబాద్ జిల్లా ఇచ్చోడ మం డలం ముక్రా (కే) గ్రామంలో రాజకీయం అగ్గి రాజేస్తోంది. గ తంలో గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్, సర్పంచ్, ఎంపీటీసీ, పదవులను తన గుప్పిట్లో పె ట్టు కుని కుటుంబ పాలన సా గించిన గాడ్గె సుభాష్ కుటుం బం పై నూతన పాలక వర్గం స ర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు సంచలన ఆరోపణ లు చేశారు. సర్పంచ్, ఎంపీటీ సీ, ఉపాధి హామీ ఫీల్డు అసి స్టెంట్ పదవులను ఒకే కుటుం బం ఏలడమే కాకుండా గ్రా మంలో నియంతృత్వ హిట్లర్ పాలన సాగించారని, అడ్డు వ చ్చిన వారిపై అక్రమ కేసులను పెట్టి బెదిరింపులకు గురిచేశార ని నూతన సర్పంచ్ గాయ క్వాడ్ జైపాల్, ఉప సర్పంచ్  పవార్ బాలాజీ, వార్డు సభ్యు లు సంయుక్తంగా ఒక ప్రెస్ నో ట్ విడుదల చేయడం ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా హాట్ టా పిక్‌గా మారింది. గ్రామానికి చెందిన వీడీసీ నిధులు రూ. 1.కోటి 30 లక్షలు మాయం అయ్యాయని, అవి ఎటుపాయే ? అని ప్రశ్నించారు. గతం లో గాడ్గె మీనాక్షి సర్పంచ్ గా ఉన్న సమయంలో, ఆమె భర్త, అప్పటి ఎంపీటీసీ గాడ్గె సుభా ష్ గ్రామ అభివృద్ధి కమిటీ వ్య వహారాల్లో చక్రం తిప్పి నిధుల ను పక్కదారి పట్టించారని వారు ఆరోపించారు. వీడీసీ పేరు తో వసూలైన సుమారు రూ. 1 కోటి, 30 లక్షల నగదుకు ఎలాంటి లెక్కలు ఇప్పటి వర కు చూపలేరని పేర్కొన్నారు. వీడీసీ నిధుల గురించి గ్రామస్తులు ప్రశ్నిస్తే సమాధానందా టవేయడంతో పాటు, బెదిరింపులు, భయాందోళ నలకుగు రిచేస్తున్నారని, గతంలో గ్రామంలో కొందరి పై అక్రమ కేసులు పెట్టించి, పోలీస్ స్టేషన్ చు ట్టూ ప్రదక్షిణలు చేయించారని వారు మండిపడ్డారు.ప్రభు త్వం మంజూరు చేసిన శ్మశాన వాటికకు వారి తండ్రి పేరు..కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా శ్మశాన వాటికతో పాటు పల్లె ప్రకృతి వనం, డంపింగ్ యార్డు, అన్ని జీపీలకు మంజూరు చేసి నిర్మించిందని, ముక్రా (కే) గ్రామానికి కూడా మంజూరు చేశాయని వారు పేర్కొన్నారు. ప్రభుత్వ స్థలంలో స్మశాన వాటిక ను(వైకుంఠ ధామం) నిర్మించి, దానికి కీ.శే. జలబాజీ పేరుగా నామకరణం చేసి బోర్డు పెట్టడం ఎంత వరకు సమంజ సమని అన్నారు. గ్రామంలో ఎవరైనా మరణిస్తే వారి అంత్యక్రియలను శ్మశాన వాటికలో నిర్వహించుకు నేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వస తులు కల్పించాయని, చివరి మజిలీకి నోచుకోకుండా, అక్కడ అంత్యక్రియలు నిర్వహిం చకుండా అడ్డుకుంటున్నారని వారు తీవ్రంగా ధ్వజమెత్తారు. డంపింగ్‌యార్డు, పంచాయతీ భవనం, పల్లె ప్రకృతి వనం, శ్మశాన వాటిక, క్రీడా మైదానం, సామూహిక మరుగు దొడ్లు ఇలా అన్ని ప్రభుత్వ పథకాల ను వారి కుటుంబం స్వంత ఆస్తిలాగ, ఇది మాదే అంటూ ఉప యోగించుకున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో జరుగుతున్న సంఘట నలపట్ల ప్రశ్నించే వారి గొంతులను నొక్కేయడానికి మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ దంపతులు కులాలను పావులుగా వాడుకుంటున్నారనిదు య్యబట్టారు. ఎస్సీ, బీసీ వర్గాలను రాజకీయంగా తమ స్వార్థానికి వాడుకుంటూ వారిని ముందు వరుసలో పెట్టి గ్రామంలో గొడవలు సృష్టిస్తున్నారని, ఇదేమీ అన్యాయమని ప్రశ్నించిన 30 మంది యువతపై అక్రమంగా కేసులు నమోదు చేయించారని వారు పేర్కొన్నారు. 2018 లో తమ గ్రామాన్ని గత ప్రభుత్వం కొత్త జీపీగా ఏర్పాటు చేసిందని, 2019 లో మొదటి సారి జనరల్ మహిళకు రిజర్వేషన్ వచ్చిందని చెప్పారు. సర్పంచ్ బరిలో కాకడే అనిత, గాడ్గె మీనాక్షి బరిలో నిలిచారని, ఓటమి చెందు తున్నామని తెలుసుకుని ముందస్తుగా ఇచ్చోడలోని అయ్యప్ప స్వామి ఆలయంలో అన్న దానం నిర్వహి స్తున్నట్లు రాజకీయ నాటకం ఆడారని, ఆలయంలో కాక్డే అనిత, దంపతుల కాళ్ళు పట్టుకుని మీరు సర్పంచ్ బరి నుంచి విత్ డ్రా చేసుకోవాలని, లేని పక్షంలో తాము ఆత్మహత్య చేసుకుంటామని బెదిరించి, వారిని విత్ డ్రా చేసుకునేలా మోసం చేసిన చరిత్ర వారి కుటుంబానిదని వారు తీవ్రంగా మండి పడ్డారు. ఒకరు స ర్పంచ్, మరొకరు ఎంపీటీసీ.. ఇలా పెత్తనం అంతా తమదే అన్నట్లుగా సాగిన గాడ్గె కు టుంబ నియంతృత్వానికి విసి గిపోయిన గ్రామ ప్రజలు గత ఏడాదిలో జరిగిన ఎన్నికల్లో ఏకమై గాయ క్వాడ్ జైపాల్ ను సర్పంచ్ గా, వార్డు సభ్యులుగా కొత్త వారికి అవకాశం ఇచ్చి, ఓట్లేసి గెలిపించారనివారు స్పష్టం చేశారు. ప్రజల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలోకి నడిపించేందుకు కృషి చేస్తున్నామని వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించిము క్రా (కే) మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ సభ్యుల హయాంలో జరిగిన నిధుల దుర్వినియోగం రూ. 1.కోటి, 30 లక్షు డబ్బు మాయం, ప్రభుత్వ స్థలాల దుర్వినియో గం, ప్రజ లపై పెట్టిన అక్రమ కేసులపై సమగ్ర విచారణ జరి పించాలని నూతన పాలకవర్గం సభ్యు లు డిమాండ్ చేశారు. ప్రజాధనాన్ని రికవరీ చేసి గ్రామాభి వృద్ధికి సహకరించాలని వారు అధికారులను కోరారు. దీనిపై త్వరలోనే జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీని కలిసి సమస్యను విన్న విం చనున్నట్లు వారు వెల్లడించారు.

## డాక్టరేట్ పొందిన ఎమ్మెల్యేకి బి ఆర్ ఎస్ నాయకుల ఘన సన్మానం



**నేరడిగొండ, ఏప్రిల్ 26 ప్రజాజ్యోతి ::**అమెరికన్ యూనివర్సిటీ నుండి ప్రతిష్ఠాత్మకమైన డాక్టరేట్ అందుకుని, తిరిగి నియోజక వర్గానికి విచ్చేసిన బోథ్ ఎమ్మెల్యే డాక్టర్ అనిల్ జాదవ్ ని నేరడిగొండ మండలంలోని వాడూర్ గ్రామ నాయకులు ఘనంగా సన్మానించారు.ఆదివారం ఆయన నివాసంలో ఎమ్మెల్యే ను కలిసిన నాయకులు, శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభా కాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రజాసేవలో చూపిస్తున్న నిరంతర కృషికి గాను అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించడం తమ ప్రాంతానికే గర్వకారణమని కొనియాడారు. డాక్టరేట్ రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్య క్రమంలో వాడూర్ గ్రామ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గూడ లో ఘణంగా వెంకటేశ్వర ఆలయ వార్షికోత్సవం

పాల్గొన్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి



**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 26, (ప్రజా జ్యోతి)**బోరాజ్ మండలం గూడ గ్రా మంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో 3వ వార్షికో త్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలం గాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్ర ధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజది కార్య క్రమాలు నిర్వ హించారు. ఆలయ అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదలను అందజేసి ఆశీర్వదించారు.ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తోట రమేష్, నెమ్మని శ్రీపతి రావు, శాంతన్ రావు, పొట్ట అశోక్, మావల సర్పంచ్, డిసిసి ప్ర ధాన కార్యదర్శి ధర్మపురి చంద్రశేఖర్, అలిమ్, దినేష్, గూడ ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొ న్నారు.

## నిరుపేద కుటుంబ వివాహానికి ఓకే ఆర్ ఫౌండేషన్ 5వేల నగదు ఆర్థిక సహాయం

**ఖానాపూర్ ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి )**ఖానాపూర్ పట్టణం పద్మావతినగర్ నిరుపేదా కుటుంబానికి చెందిన రామగిరి భూలక్ష్మి నారాయణ కూతురు..శ్రీ కన్య వివాహం సందర్భంగా ఆ కుటుంబానికి ఒకేఆర్ ఫౌండేషన్ తరపున 5వెల రూపాయలుఆర్థిక సహాయం అందజేయడం జరిగింది కుటుంబసభ్యులు ఒకేఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు కృష్ణంరాజు మిత్ర బృందానికి ధన్యవాదాలు తెలియజేశారు



## మండల కేంద్రంలో ఉర్దూ అంగన్వాడి కేంద్రం మంజూరి కోసం వినతి



**లక్ష్మణ చాంద, ఏప్రిల్ 26(ప్రజా జ్యోతి)** లక్ష్మణ చాంద మండల కేంద్రంలో ముస్లిం మైనారిటీ కమిటీ సభ్యులు నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కూచాడి శ్రీహరి రావుకు ఆదివారం రోజున ఉర్దూ అంగన్వాడీ కేంద్రం కావాలని ముస్లిం సోదరులు వినతి పత్రాన్ని అందించారు. ఉర్దూ అంగన్వాడి కేంద్రం లేకపోవడం వలన గర్భిణీ స్త్రీలు బాలింతలు మరియు మూడు నుండి ఐదు సంవత్సరాల పిల్లలు పౌష్టికాహారానికి ప్రాథమిక విద్య కి దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి సానుకూలంగా స్పందించిన శ్రీహరి రావు త్వరితగతిన ఉర్దూ అంగన్వాడీ కేంద్రం మంజూరీ అయ్యేలా కృషి చేస్తానని శ్రీహరి రావు ఆమె ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ కమిటీ సభ్యులు కమురుద్దీన్, మోయిన్, అస్గర్, షాదుల్లా, రసూల్, ఖలేందర్, అమీర్, సర్వర్ ఖాన్, అబ్బు మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఈటెల శ్రీనివాస్, మండల మాజీ వైస్ ఎంపీపీ కొండ్ర నరేష్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి ఓస రాజేశ్వర్, అబ్బడి ప్రతాపరెడ్డి, బిట్లింగ్ రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రియల్ ఎస్టేట్ మోసం, నకిలీ పత్రాలతో ప్రభుత్వ భూమి విక్రయం

**ఇద్దరు నిందితులు అరెస్ట్, రిమాండ్**

**మావల పోలీస్ స్టేషన్లో కేసు నమోదు**

**మావల ఎస్ హెచ్ ఓ రాహుల్ కాంత్ ఐపీఎస్**

**ఆదిలాబాద్ బ్యూరో, ఏప్రిల్ 26, (ప్రజా జ్యోతి)** మావల పోలీస్ స్టేషన్ పరిధిలో రియల్ ఎస్టేట్ పేరుతో మో సానికి పాల్పడిన ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసే రిమైండర్కి తరలించడం జరిగిందని, మావల ఎస్హెచ్ఓ శిక్షణ ఐపీఎస్ రాహుల్ కాంత్ తెలిపారు. వివరాల ప్రకారం, ఏప్రిల్ 24, 2026న జాధవ్ పూలా అనే మహిళ ఫిర్యాదు చేయగా, 2023లో నిందితులు మావల గ్రామంలోని సర్వే నెంబర్లు 181/42/1, 181/42/2, 181/42/3 లో ఉన్న ప్లాట్ నం. 89 ను విక్రయిస్తామని న మ్మబలికి, మొత్తం రూ.10,2 3,000/- అడ్వాన్స్ రిజిస్ట్రేషన్ ఖర్చుల పేరుతో తీసుకున్నట్లు వెల్లడైంది. దర్యాప్తులో ఆభూమి ప్రభుత్వానికి చెందినదని, అమ్మకానికి అనర్హమని బయటపడింది. నిందితులు నకిలీ పత్రాలు, అగ్రిమెంట్ ఆఫ్ సేల్ తయారు చేసి బాధితురాలిని మోసం చేసినట్లు తే లింది.

**అరెస్ట్ చేసిన నిందితులు**

హబీబ్ ఖాన్ (వయసు 42 సంవత్సరాలు), శాంతి నగర్, ఆదిలాబాద్., ఒరుగంటి బాలసుబ్రహ్మణ్యం అలియాస్ బాలు (వయసు 50 సంవత్సరాలు), రామ్ నగర్, ఆదిలాబాద్. ఈ నిందితులపై మావల, ఆదిలాబాద్ టౌన్-x, ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ల లో ఇదివరకు కూడా ఇలాంటి మోసాల కేసులు నమోదై ఉ న్నట్లు తెలిపారు. విచారణలో నిందితులు తమ వద్ద లేని భూ ములపై నకిలీ పత్రాలు తయారు చేసి, డబుల్ రిజిస్ట్రే షన్లు చేసి అక్రమంగా డబ్బు సం పాదిస్తున్నట్లు అంగీకరిం చారు.

**ప్రజలకు విజ్ఞప్తి**

ఈ నిందితుల చేత మోసపో యిన ఇతర బాధితులు ఉన్నట్లయితే వెంటనే మావల పోలీస్ స్టేషన్ను సంప్రదించి ఫిర్యాదు చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మావల సీ ఐ కర్రె స్వామి పాల్గొన్నారు.

# వికసిత భారత్‌కు పునాది జనగణన 2027 స్వీయ నమోదు' ప్రారంభం

**మే 11 నుంచి ఇంటింటికీ గణన**

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో, ఏప్రిల్ 26,( ప్రజా జ్యోతి)** దేశ అభివృద్ధి దిశగా కీలకమై న అడుగైన జనాభా గణన-- 2027 ప్రక్రియకు జిల్లాలో అ న్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. 'వికసిత భారత్-- 204 7' లక్ష్య సాధనలో ఖచ్చితమై న గణాంకాల ప్రాముఖ్యతను ఆయన వివరించారు. ప్రజలందరూ బాధ్యతగా పాల్గొని సమగ్ర సమాచారాన్ని అందించాలని పిలుపునిచ్చారు. ఆది వారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ విషయాలను వెల్ల డించారు. జనాభా గణన ప్రక్రియను రెండు దశల్లో నిర్వహిం చనున్నట్లు కలెక్టర్ తెలిపారు. మొదటి దశలో 'ఇండ్ల జాబితా, ఇండ్ల గణన (ఎచ్ ఎల్ ఓ)' చేపడతారని, మే 11 నుంచి జూన్ 9 వరకు ఎన్యుమరే టర్లు ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరిస్తారని చెప్పారు. రెండో దశ గణనను 2027 ఫిబ్రవరిలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈసారి సాంకేతిక తను వినియోగిస్తూ ప్రజలకు 'సెల్ఫ్ ఎన్యుమరేషన్ సదుపా యాన్ని అందుబాటులోకి తీ సుకొచ్చినట్లు తెలిపారు. ఏప్రిల్ 26 నుంచి మే 10 వరకు పోర్టల్ ద్వారా ప్రజలుస్వయం గా తమ వివరాలను నమోదు చేసుకోవచ్చని చెప్పారు. మొ బైల్ నంబర్తో లాగిన్ అయి కుటుంబ సభ్యుల వివరాలు సహా మొత్తం 33 ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాల్సి ఉంటుందని వివరించారు. నమో దు పూర్తయ్యాక లభించే 11 అంకెల 'ఎస్ఈఐడి'ను భద్ర పరచుకోవాలని సూచించారు. స్వీయ నమోదు చేసుకున్న కుటుంబాలు మే 11 తర్వాత ఇంటికి వచ్చే ఎన్యుమరేటర్ల కు ఎస్ ఈ ఐ డి చూపిస్తే సరిపోతుందని, దీంతో గణన ప్రక్రియ వేగవంతం అవుతుందని తెలిపారు. జిల్లాలో ఇప్పటికే పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు స్వీయ నమోదు పూర్తి చేసినట్లు కలెక్టర్ వెల్ల డించారు. ఆదిలాబాద్, బోథ్ ఎమ్మెల్యేలు, మున్సిపల్ చైర్మ న్, జిల్లా ఎస్పీ తదితరులు ఈ ప్రక్రియలో భాగ స్వామ్యమ య్యారని తెలిపారు. తాను కూడా



స్వయంగా నమోదు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. సెల్ఫ్ ఎన్యుమరేషన్ సేవలు ప్రతిరోజూ ఉదయం 6 గంటల నుంచి రాత్రి 12 గంటల వరకు అందుబాటులో ఉంటాయని తెలిపారు. వినియోగదారులు తెలుగు లేదా ఇంగ్లీష్ భాషల్లో వివరాలు నమోదు చేసుకోవ చ్చని చెప్పారు. జనాభా లెక్కల చట్టం ప్రకారం ప్రజలు అందించే వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని, ఈ సమాచారాన్ని ఇతర ప్ర యోజనాలకు వినియోగించరని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి పౌరుడు ఈ ప్రక్రియను బాధ్యతగా తీసుకుని సరైన వివరాలు అందించాలని, జన గణన విజయవంతానికి సహ కరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. 'మన జనగణన -- మన అభివృద్ధి' అనే నినాదంతో జిల్లాలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామ ని తెలిపారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ, జన గణన ప్రక్రియను విజయ వం తంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ నుంచి అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. ప్రజలు ఎలాంటి అపోహలు లేకుండా సిబ్బందికి సహకరించాలని సూచించారు. అనంతరం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జనగణన ప్రక్రియ పై వివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు రాజేశ్వర్, చిత్రు, మున్సిపల్ కమిషనర్ రాజు, సెన్సస్ విభాగ అధికారులు కృష్ణ య్య, నలంద ప్రియ, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అనిల్ జాదవ్ చిత్రపటానికి పాలాభిషేకం

**-సర్పంచ్ ఆడెపు శ్రీకాంత్**

**నేరడిగొండ ఏప్రిల్ 26 ప్రజాజ్యోతి:**ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కి ప్రతిష్ఠాత్మకమైన డాక్టరేట్ పట్టా లభించడం పట్ల నియోజకవర్గ వ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో మండలంలోని వడ్డూర్ గ్రామంలో సర్పంచ్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీకాంత్ మాట్లాడుతూ, ప్రజా సేవలో నిరంతరం ఉంటూనే, విద్యా రంగంలో ఉన్నతమైన డాక్టరేట్ సాధించడం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కృషికి నిదర్శనమని కొనియాడారు. వారి సేవలు నియోజకవర్గానికి మరింత స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు: భూషన్, ఫయాజ్,సుజిల్, రాములు,నవీన్, అస్మాత్, రమణ, స్వామి,




ఊసన్న,బుమన్న మరియు ఇతర పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యే కి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకున్న కాంగ్రెస్,మిత్ర పక్షాలు

**చరిత్రలో మహిళా ద్రోహులుగా మిగిలి పోయారు**

**సిర్పూర్(టి) శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ రావు**




**ఏప్రిల్ 26, సిర్పూర్ (టి ) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) ఎమ్మెల్యే హరీష్ రావుమేడ్చల్ అర్బన్ జిల్లా షాపూర్ నగర్ లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జరిగిన పత్రికా విలేకరుల సమా వేశంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.... కాంగ్రెస్ దాని మిత్రపక్షాలు నారీ శక్తి వందన అధిని యమ్ మహిళ రిజర్వేష న్ బిల్లును అడ్డుకున్నారని దుయ్యబట్టారు. వారి యొక్క నిజస్వరూపాన్ని బయటపెట్టుకున్నాయని తెలిపారు. చరిత్రలో మహి ళా ద్రోహులుగా నిలిచిపో యారని అన్నారు. సమాజం ఎప్పటికీ వారిని గుర్తు పెట్టుకుంటుందని అన్నారు. ఇప్పటివరకు ఏడు సార్లు ఈ బిల్లును పార్లమెంటులో ప్రవేశ పెట్టినా అన్నిసార్లు కాంగ్రెస్ దాని మిత్ర పక్షాలు అడ్డ కుని మహిళా లోకానికి తీరని అన్యాయం చేశాయని తెలిపారు. డీలిమిటేషన్ తో చట్టసభ ల్లో సీట్ల పెంపుతో పాటే మహిళా రిజర్వేషన్ బిల్లు సాధ్యమవుతుందని అన్నారు. 2029 ఎన్నికల నాటికి మహిళా రిజర్వే షన్ బిల్లును అమలు చేద్దామని కేంద్ర ప్రభుత్వం సంకల్పిస్తే ఈ బిల్లుకు గండికొట్టి తామేదో గొప్పలు చేశామని కాంగ్రెస్ నేతలు జబ్బలు చరుచు కుంటున్నారని తెలిపారు.జిఎస్డిపి ని ప్రామాణికంగా తీసుకొని దక్షిణాది రాష్ట్రా లకు అధిక పార్లమెంట్ స్థానాలను కేటాయించా లని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరడం హాస్యాస్పదం గా ఉందని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో కూడా ఎమ్మెల్యే సీట్ల కేటాయింపు జి.ఎస్.డి.పి, ఆధారంగా చేస్తే హైదరాబాద్ లోనే సగం అసెంబ్లీ సీట్లు ఉంటాయని అప్పుడు గ్రామీణ, గిరిజన ప్రాంతాలకు ప్రాతినిధ్యం లేకుండా పోతుందని తెలిపారు.రేవంత్ రెడ్డి మరియు అసదుద్దీన్ ఓవైసీ ఒకే భాష మాట్లా డారని, ఇద్దరు కూడ బలుక్కుని ఈ బిల్లును అడ్డుకున్నారని తెలిపారు.నరేంద్రమోడీ నాయకత్వం లో మహిళా రిజర్వేషన్ బిల్లు అమలవుతుందని, తద్వారా మహిళలకు చట్ట సభల్లో అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షులు డా.ఎస్ మల్లారెడ్డి, భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా అధ్యక్షురాలు డా.శిల్పా రెడ్డి, మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి,నాయకులు సరిత,ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి హృదయం ఉన్న మనిషా.. కవిత వ్యాఖ్యలపై బాల్క సుమన్ కౌంటర్

ప్రజాస్వామ్య దేశంలో పార్టీలు పెట్టుకునే హక్కు ఎవరికైనా ఉందని మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తెలిపారు. గతంలో పార్టీ పెట్టిన ఆల నరేంద్ర, నాగం జనార్దన్ రెడ్డి, దేవేందర్ గౌడ్, విజయశాంతి, షర్మిల పరిస్థితి ఏమిటో ప్రజలకు తెలుసని అన్నారు. కొత్త పార్టీ పెట్టిన కవిత ప్రతిపక్షాలపై అడ్డగోలు వ్యాఖ్యలు చేయడం దారుణమని విమర్శించారు. కేంద్రంలో ఉన్న బీజేపీ, రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్‌ను ప్రశ్నించాలి కానీ.. ప్రతిపక్షాన్ని తిట్టడమేంటని మండిపడ్డారు. దీన్ని బట్టే ఆమె ఎవరికోసం పార్టీ పెట్టారో అర్థమవుతుందని చెప్పారు. కేసీఆర్‌ను మరమనిషి అని కవిత అనడం బాధాకరమని అన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ నిరు పేదలకు పెన్నిధి అనారోగ్య చికిత్సలకు సహాయ నిధి

**సిర్పూర్ (టి)ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ రావు చొరవతో శివపూర్ కు చెందిన వరుణ్ కు**

**2 లక్షల రూపాయల (ఎల్ఓసి)లెటర్ ఆఫ్ క్రెడిట్ ను:బిబి**

**పేషంట్ తల్లికు ఫహాద్ తో కలిసి అందజేసిన ఎమ్మెల్యే పి.ఏ రమేష్:**



**ఏప్రిల్ 26, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతి నిధి ప్రజాజ్యోతి:** కొము రం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండలంలోని శివపూర్ గ్రామానికి చెందిన నన్ను అంజన్న కుమారు డు వరుణ్ ఆరోగ్యం క్షీణించి అనారోగ్యంతో ఇబ్బంది పడుకుండడంతో. హైదరా బాద్ లోని ప్రఖ్యాతి నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తరుణం లో మండల నాయకులు వీరి అనారోగ్య పరిస్థితిని సిర్పూర్(టి) శాసన సభ్యులు పాల్వాయి హరీష్ బాబు దృష్టిలో తీసుకురావడం తో నిరు పేద పేషంట్ అనారోగ్య పరిస్థితిని అర్థం చేసుకొని వెంటనే స్పందించిన ఎమ్మెల్యే హరీష్ రావు చొరవ తీసుకొని తెలంగా ణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 2 లక్షల రూపాయల లెటర్ ఆఫ్ క్రెడిట్ ను దానికి సంబంధించిన (ఎల్ఓసి) లెటర్ ను సిర్పూర్ (టి) మండలనికి చెందిన మొహమ్మద్ ఫాహాద్ తో కలిసిఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు పిఏ రమేష్ పేషంట్ తల్లికి ఎమ్మెల్యే నివాసంలో అందజేశారు. ఈ క్రమంలో పేషెంట్ తల్లి శాసన సభ్యులు పాల్వాయి హరీష్ బాబుకు అదేవిధంగా మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఇందిరమ్మ నూతన గృహ ప్రవేశ వేడుకలో పాల్గొన్న దంపతులు మాజీ జెడ్పీటీసీ సముద్రాల సరిత, రాజన్న



**ఏప్రిల్ 26, సిర్పూర్(టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)నియో జకవర్గం లోని పెంచికల్ పేట్ మండల పరిధిలోని ఎల్కపల్లి గ్రామానికి చెందిన పూసల సాగర్, రామన్న కూతురు తనకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులు పూర్తి కావడంతో శాస్త్రక్తం గా గృహప్రవేశం చేశారు. ఇందిరమ్మ నూతన ఇంటి గృహ ప్రవేశ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. గృహప్రవేశం ఆహ్వానం అందుకున్న దంపతులు మాజీ జెడ్పిటిసి సముద్రాల సరిత రాజన్న ముఖ్య అతిథిగా పాల్గొని నూతన గృహాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి సముద్రాల సరిత,రాజన్న లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ..పేద ప్రజల సొంతింటి కలను సాకారం చేయడ మే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

## పోలీసులపై తిరగబడిన ఇద్దరి పై కేసు -- అరెస్ట్ చేసి జైలుకు తరలింపు

**గొడవను అడ్డుకోవడానికి వెళ్లి న పోలీసులపై దాడికి పాల్ప డ్డ నిందితులు**

**బజార్ హత్నూర్ ఎస్సై జి రమేష్**

**బజార్ హత్నూర్, ఎప్రిల్ 26, (ప్రజా జ్యోతి)**బజార్ హత్నూర్ పోలీస్ స్టేష న్ పరిధిలోని ముత్యం పేట కాలనీలో గొడవను ఆపడానికి వెళ్లిన పోలీసులపై తిరగబడి న ఇద్దరు వ్యక్తులపై కేసు న మోదు చేసి జైలుకు తరలించి నట్లు ఎస్సై జి. రమేష్ తెలిపారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం -- గత 24-04-2026 సాయంత్రం సుమారు 05:00 గంటల సమయంలో ముత్యం పేట కాలనీలో వడ్డెర కమ్యూ నిటీకి చెందిన ఇరువర్గాలు గొ డవ పడుతున్నాయని డయ ల్ 100 ద్వారా సమాచారం అందింది. వెంటనే ఘటన స్థ లానికి చేరుకున్న పోలీసులు గొడవను ఆపేందుకు ప్రయ త్నించారు.ఈ క్రమంలో ఇరు వర్గాలకు చెందిన ఇత్తారి రాజేష్ (30), రాజన్న ధారంగుల దుర్గేష్ (25), రాములు అనే వ్యక్తులు పోలీసులపై దురుసుగా ప్రవర్తిస్తూ తోసివేయడం, దాడి చేయడం మాత్రమే కాకుండా అక్కడి నుండి వెళ్లకపోతే చంపేస్తామని బెదిరించారు.దీంతో సంబంధిత బజార్హత్నూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి ఇద్దరిని అరెస్ట్ చేసి జైలుకు తరలించారు. అలాగే మద్యం మత్తులో గొడవ పడుతూ ప్రజాశాంతికి భంగం కలిగించిన ఇరువర్గాలకు చెందిన మరికొంతమంది ఆరుగురు వ్యక్తులపై కూడా కేసులు నమోదు చేసినట్లు ఎస్సై జి. రమేష్ తెలిపారు. ప్రజలు శాంతి భద్రతలకు భంగం కలిగించే చర్యలకు పాల్పడకూడదని, పోలీసుల విధుల్లో ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## రిమ్స్‌లో సెక్యూరిటీ ఉద్యోగం ఇప్పిస్తామని మోసం

**ముగ్గురు నిందితుల అరెస్ట్, రిమాండ్**

**ఆదిలాబాద్ టు టౌన్ ఇన్స్పెక్ట ర్ కె నాగరాజు**

**బాధితుడి ఫిర్యాదు మేరకు టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కే సు నమోదు**



**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 26,( ప్రజా జ్యోతి)** రిమ్స్‌లో సెక్యూరిటీ గార్డ్ ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మబ లికి రూ.40,000 వసూలు చే సిన ముగ్గురు నిందితులను ఆదిలాబాద్ టూ టౌన్ పోలీ సులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. టూ టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీ కె. నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం బోరజ్ మండలం, పూసాయి గ్రామానికి చెందిన తప్రే సంతో ష్ (32) అనే వ్యక్తి 2018 నుండి 2025 ఏప్రిల్ వరకు రిమ్స్ లో సెక్యూరిటీ గార్డుగా పని చేశాడు. ఈ క్రమంలో తిరిగి ఉ ద్యోగం ఇప్పిస్తామని చెప్పి నిందితులు అతని వద్ద నుండి రూ.40,000 వసూలు చేశారు. అయితే ఉద్యోగం ఇప్పిం చకపోగా డబ్బులు కూడా తిరిగి ఇవ్వలేదు. దీంతో బాధి తుడు శుక్రవారం టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

**నిందితుల వివరాలు**

సిర్ర దేవేందర్ (39), నర్సయ్య, లేబర్ యూనియన్ నా యకుడు, భగత్ సింగ్ నగర్, ఆదిలాబాద్, అబ్దుల్ ముజీబ్ ఏ ఎండి ముజీబ్ (37), ఎండి ముజఫర్ సయీద్, సె క్యూరిటీ గార్డ్ సూపర్వైజర్, ఖానాపూర్, ఆదిలాబాద్. డోంగ్రి చంద్రకాంత్ ఏ చంద్ (42), సెక్యూరిటీ గార్డ్ సూప ర్వైజర్, రాంనగర్, ఆదిలా బాద్ పోలీసులు ముగ్గురు నిందితులను శనివారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ప్రజలు ఉద్యోగాల పేరుతో ఎవరైనా డబ్బులు అడిగితే నమ్మకూడదని, ఇలాంటి మోసాలపై వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు.